www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 31 డిసెంబర్ 2024



అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం

ప్రజాశక్తి - కడప : ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం సభ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) లో ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు.అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. చక్రాయపేట మండలం గండికొవ్వూరుకు చెందిన దళిత మహిళ దండు శివ లక్ష్మీదేవి తన భర్తను ఈనెల 6న న బంధువులు హత్య చేశారని, ఎలాంటి జీవనాధారం లేదని ఆర్థిక సహాయంతో న్యాయం చేయాలని కోరారు.

అంబేద్కర్‌ను తక్కువ చేసి మాట్లాడితే

సహించేది లేదు

- ప్రజల హక్కులు కాపాడేది రాజ్యాంగమే
- బిజెపి చేసేది అదాని, అంబానీ జపమే
- నిరసనలో వామపక్ష నాయకులు



కడప అర్బన్ : అంబేదర్కర్ సర్కిల్ నిరసన తెలియజేస్తున్న వామపక్ష, ప్రజా సంఘాల నాయకులు

ప్రజాశక్తి - కడపఅర్బన్

భారత రాజ్యాంగ నిర్మాత, మానవ హక్కుల, రాజకీయ హక్కుల ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను తక్కువ చేసి మాట్లాడితే సహించేది లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్, హాజరైన వక్తలు హెచ్చరించారు. పార్లమెంటులో అమిత్‌షా అంబేద్కర్‌ను తక్కువ చేసి మాట్లాడటాన్ని నిరసిస్తూ సోమవారం దేశవ్యాప్తంగా వామపక్ష పార్టీలు, లౌకిక, ప్రజాస్వామిక సంస్థలు, వ్యక్తులు, శక్తుల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశం భిన్న సంస్కృతల కలయికతో ఉందని అనేక భాషలు, సంస్కృతులు, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు ఉన్నాయని చెప్పారు. అటువంటి వైవిధ్యం కలిగిన దేశానికి ఒక రాజ్యాంగం రచించి అన్ని వర్గాల ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఎంతో కృషి చేశారన్నారు . అటువంటి అంబేద్కర్‌ను అమిత్‌షా తక్కువ చేసి మాట్లాడటం ప్రజలు క్షమించరన్నారు. అమిత్‌షా నను మంత్రి మండల నుంచి వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగంలో మానవ హక్కులు, మహిళలకు హక్కులు లేకపోతే ఈరోజు హిందూమతంలో ఉన్న 85 శాతం మంది ప్రజలు అణిచివేతకు, వివక్షకు, హక్కులకు దూరంగా ఉండేవారన్నారు. దేశ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని సమాన హక్కులు, సమాన అవకాశాలు కల్పించేందుకు భారత రాజ్యాంగాన్ని రచించారు కాబట్టే దేశ ప్రజలు అంబేద్కర్ కృషిని, మేలును మర్చిపోకుండా గుర్తు చేసుకుంటున్నారన్నారు. బిజెపి హిందుత్వం ముసుగులో దేశ సంపదను, ప్రభుత్వ రంగ సంస్థలు, ఆస్తులను ప్రయివేటు వ్యక్తులకు ఆదానీ, అంబానీలకు ఇతర కార్పొరేటు సంస్థలకు అప్పజెప్పే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. హిందుత్వం పేరుతో హిందువుల హక్కులను కాలరాస్తుందన్నారు. పేదరికం, నిరుద్యోగం, ధరల పెరుగుదల ఇవన్నీ హిందువులపై భారం పడక తప్పదన్నారు. అటువంటి ప్రభుత్వ ఆస్తులు, సంస్థలను ఎందుకు ప్రైవేటీకరిస్తుందో హిందువులు అందరూ గట్టిగా బిజెపిని ప్రశ్నించాలని కోరారు. బిజెపి హిందువుల ప్రయోజనాలు కాపాడలేదని హిందుత్వం మూసుగులో వ్యాపారం చేస్తుందని, ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. అమిత్‌షా ను మంత్రి మండలి నుంచి తొలగించాలని, లేనిపక్షంలో ఆందోళనలో తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో డాక్టర్ ఓబుల్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి చంద్ర, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్, సిపిఎం నగర కార్యదర్శి రామ మోహన్, జిల్లా కమిటీ సభ్యులు దస్తగిరి రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్, సిఐటియు నగర అధ్యక్షులు చంద్రారెడ్డి, నాయకులు బాబు భాయ్, రవి, ప్రకాష్, కిరణ్, సురేష్, రాజశేఖర్ రాహుల్, సునీత, పెద్ద ఎత్తున యువత, మహిళలు పాల్గొన్నారు.

నిరసనలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్

బద్వేలు : పార్లమెంటులో అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రిని తక్షణమే కేంద్ర మంత్రివర్గం నుండి తొలగించాలని సిపిఎం బద్వేల్ పట్టణ కమిటీ సభ్యుడు ముడియం చిన్ని డిమాండ్ చేశారు. సోమవారం కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా బద్వేల్ సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు ముడియం చిన్ని మాట్లాడుతూ భారత రాజ్యాంగం శాస్త్రీయ హేతుబద్ధమైనదని అలాంటి రాజ్యాంగంపై ప్రమాణ స్వీకారం చేసి పార్లమెంట్ సభ్యులైన అమిత్ షా రాజ్యాంగ విరుద్ధంగా మనువాదిగా అశాస్త్రమైన స్వర్గం పుణ్యం అనే భాషలు వాడడం రాజ్యాంగ విరుద్ధం, చట్ట విరుద్ధమని గుర్తుచేశారు కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు ఎస్కే మస్తాన్ షరీఫ్, మోక్షమ్మ, అనంతమ్మ, కైరున్ బి, సుబ్బరాయుడు, సిపిఎం నాయకులు ఎస్ కే ఆదిల్, గురుదేవి, మస్తాన్ బి, బాలమ్మ, లక్ష్మీదేవి, సుబ్బలమ్మ, బాలస్వామి, మస్తాన్, బాబయ్య, ఓబయ్య, తిరుమలేశు, ఓబుల్ రెడ్డి, రాజు పాల్గొన్నారు.

పోరుమామిళ్ల (కాశినాయన): కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తన పదవికి రాజీనామా చేసి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని పోరుమామిళ్ల సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బైరవ ప్రసాద్ డిమాండ్ చేశారు. పోరుమామిళ్ళలో అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి మాట్లాడుతూ అంబేద్కర్‌ని అవమానించిన అమిత్‌షా విషయంపై పార్లమెంట్‌లో రాష్ట్రంలోని పార్లమెంట్ సభ్యులు నిలబడి రాష్ట్రపతికి అర్జీలు ఇవ్వాలని, రాష్ట్ర అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీల నాయకులు స్పందించాలని ఆయన కోరారు కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు షేక్ గౌసియాభేగం బీబి సుందరయ్య కుసులూరు రవి సిఐటియు మండల కార్యదర్శి బొజ్జా చిన్నయ్య అభిరామ్ శంకర్, రాహుల్, పోరుమామిళ్ళ మాల దళిత మండల నాయకులు చిన్న రాయుడు పాల్గొన్నారు

బ్రహ్మంగారిమఠం: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర అమిత్‌షాను తక్షణమే కేంద్ర మంత్రివర్గం నుండి భర్తరఫ్ చేయాలని సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్‌కుమార్ డిమాండ్ చేశారు. మండల కేంద్రం లోని ఐదు రోడ్ల కూడలిలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనువాద మతోన్మాద కేంద్ర హోం శాఖా మంత్రి అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను పార్లమెంటులో ఎగతాళి చేసి అహంకారంగా మాట్లాడటం దుర్మార్గమన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు రవణమ్మ, ప్రసాద్, హరి, కార్యకర్తలు చిన్నప్ప, గురు, శీను, వెంకటేష్, రామ్మోహన్, గురయ్య, మునయ్య పాల్గొన్నారు.



బద్వేల్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేస్తున్న సిపిఎం నాయకులు

మెరుగైన పోలీసింగ్‌తో నేరాలు తగ్గాయి : ఎస్‌పి

ప్రజాశక్తి - కడప అర్బన్

జిల్లాలో పోలీస్ శాఖ సమర్థవంతంగా పనిచేయడం వల్లే 2024 లో నేరాలు గణనీయంగా తగ్గాయని ఎస్‌పి వి.విద్యాసాగర్ నాయుడు పేర్కొన్నారు. సోమవారం పెన్నార్ కాన్ఫరెన్స్ హాల్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసింగ్‌లో వినూత్నమైన మార్పులు తీసుకురావడంతోనే ఇది సాధ్యమైందని తెలిపారు. మరింత ద్విగుణీకృత ఉత్సాహంతో 2025లో మెరుగైన పోలీసింగ్ తో ప్రజలకు ఉత్తమమైన సేవలు అందిస్తామని పేర్కొన్నారు. గత సంవత్సరంతో పోల్చుకుంటే 2024లో అన్ని రకాలైన నేరాలు నియంత్రణలో గణనీయమైన మార్పు కనిపించిందని చెప్పారు. గతంలో నమోదైన కేసులతో పోల్చుకుంటే ఎక్కువ స్థాయిలో నేరాలను నియంత్రించడంలో పోలీసులు సఫలీకృత మయ్యారని తెలిపారు. విజిబుల్ పోలీసింగ్, అసాంఘిక శక్తులపైనా నిఘా, అవగాహన కార్యక్రమాలను చేపట్టడం, పీడీ యాక్ట్ ప్రయోగం, నాటుసారా, అక్రమ మద్యంపై ఉక్కుపాదం మోపడం, కన్విక్షన్ బేస్డ్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. గంజాయి పైన కట్టడి వల్ల నేరాలు 31 శాతం తగ్గుముఖం పట్టాయని తెలియని పేర్కొన్నారు. ఎస్‌సి, ఎస్‌టి కేసులు గత ఏడాదితో పోల్చితే 32 శాతం తగ్గాయని చెప్పారు. ఈ ఏడాది ఇతర రాష్ట్రాలకు చెందిన మద్యం 7,285 లీటర్లు స్వాధీనం చేసుకుని 99 కేసుల్లో 130 మందిని అరెస్టు చేశామన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యతతో నిర్ణీత కాలంలో పరిష్కారానికి జిల్లా పోలీస్ శాఖ కృషి చేస్తోందని చెప్పారు. ఈ ఏడాది 7,695 ఫిర్యాదులు రాగా 7,374 ఫిర్యాదులను పరిష్కరించాలని పేర్కొన్నారు. సమావేశంలో హదరపు ఎస్పీ ప్రకాష్ బాబు, డిఎస్‌పి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బేడ బుడగజంగాలకు న్యాయం చేయాలి



వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - కడప : బేడ బుడుగ జంగాలకు న్యాయం చేయాలని బేడ బుడగజంగం సంక్షేమ సంఘం కడప జిల్లా అధ్యక్షులు దూపం రాజు, డి.శ్రీరాములు కోరారు.సోమవారం కలెక్టర్ శ్రీధర్ చెరుకూరికి వినతిపత్రం అందజేశారు. స్పందించిన కలెక్టర్ బేడ బుడగజంగాలకు న్యాయం జరిగేలా తమ వంతు కృషి చేస్తామని చెప్పారు. వారిచ్చిన అర్జీని సోషల్ వెల్ఫేర్ డిపార్ట్ మెంట్‌కు బదిలీ చేశారు. అనంతరం జిల్లా నాయకులు మాట్లాడుతూ తమకు ఎస్‌సి సర్టిఫికెట్ ఇవ్వకపోవడం వల్ల గతంలో కడపలో పాలిటెక్నిక్ చదివిన గురప్ప అనే యువకుడు మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకుని చనిపోవడం చాలా బాధ కలిగించిందన్నారు. ఫలితంగా పేద కుటుంబం రోడ్డుపై పడిందని వాపోయారు. కేంద్ర షెడ్యూలు కులాల జాబితాలో బేడ బుడగజంగం కులం సీరియల్ నెంబర్ 9లో ఒకటిగా ఉంచిందని బి.కే లోకూర్ (1965), పి.రామచంద్ర రాజు (1997), ఉష మెహ్రా (2008) వంటి కమిషన్లు కూడా నివేదికలో తెలియజేశాయన్నారు. గ్రామాలు, మండలాలు, పట్టణాల్లో సచివాలయంలో షెడ్యూల్డ్ కులాల పేర్ల జాబితాలో బేడ బుడగజంగం కులం సంబంధించిన ప్రజల పేర్లు లేవన్నారు. బేడ బుడుగ జంగం కులాన్ని కులాల వర్గీకరణ రిజర్వేషన్లులో నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన కలెక్టర్ పరిష్కారానికి కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు పి.రవితేజ, వెంకటేష్, లోకేష్, సురేష్, బ్రహ్మయ్య, చిన్న గంగులు, స్థానికులు పాల్గొన్నారు.

నర్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా జ్యోతి

ప్రజాశక్తి-కడప అర్బన్



జ్యోతిని అభినందిస్తున్న ఎన్‌జిఒ నాయకులు

రాష్ట్ర ప్రభుత్వ నర్సింగ్ అసోసియేషన్ కార్య వర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు రాధమ్మ, రాష్ట్ర కార్యదర్శి కోటమ్మ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. రాష్ట్ర సంఘంలోకి కో-ఆప్షన్ ద్వారా వైఎస్ఆర్ కడప జిల్లా నుంచి జె.జ్యోతిని రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా ఎన్నుకున్నారు. ఆమె నియామకంపై ఎపి ఎన్‌జిఒ రాష్ట్ర అధ్యక్షులు కె.వి. శివారెడ్డి, కడప జిల్లా అధ్యక్షులు బి.శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. ప్రసాద్ యాదవ్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర నర్సింగ్ కార్యవర్గంలో చోటు కల్పించడం సంతోషంగా ఉందన్నారు. ఇందుకు సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి నిత్యపూజయ్య, ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, మహిళా నాయకులు యన్.గౌరీ, సిటీ ఉపాధ్యక్షులు పద్మనాభం పాల్గొన్నారు.

ఇవిఎంల గోడౌన్లను పరిశీలించిన కలెక్టర్

ప్రజాశక్తి - కడప : కలెక్టరేట్ భవన సముదాయంలోని ఇవిఎం గోడౌన్లను గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సోమవారం సాయంత్రం కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా ఇవిఎంలను భద్రపరిచిన గోడౌన్లను తనిఖీ చేశామన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర్ నాయుడు, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ జ్ఞానేంద్ర ప్రసాద్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు లక్ష్మణ్ రావు(బిజెపి), సుధాకర్ (కాంగ్రెస్), శ్రీనివాసులు (ఆప్), మనోహర్ (సిపిఎం) పాల్గొన్నారు.

ఉర్దూ స్కూల్ కాంప్లెక్స్‌లను కొనసాగించాలి

ప్రజాశక్తి - కడప అర్బన్ : ఉర్దూ స్కూల్ కాంప్లెక్స్‌లను యథావిధిగా కొనసాగించాలని రాష్ట్ర చట్టం, న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి ఫారూఖ్‌ను రూట వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్ హిదాయతుల్లా, ఆల్ మేవా రాష్ట్ర చైర్మన్ డాక్టర్ ఫరూక్ కోరారు. సోమవారం రాష్ట్రంలోని ఉర్దూ మీడియం సబ్జెక్టులు, లాంగ్వేజ్, ఎస్‌జిటి ఉపాధ్యాయుల స్కూలు కాంప్లెక్స్‌ను యథావిధిగా పాత స్కూల్ కాంప్లెక్స్ పాఠశాలలలోనే కొనసాగించాలని మంత్రి కార్యాలయంలో విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖాధికారులు హడావిడి నిర్ణయాలతో మైనర్ మీడియా ఉర్దూ ఉపాధ్యాయులకు, విద్యార్థులకు తీవ్ర నష్టం కలిగించేలా వ్యవహరిస్తున్నారని చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి పాఠశాల విద్యను పటిష్టం చేసేందుకు ఉర్దూ మీడియం టీచర్స్ అసెంబుల్ సెంటర్లు, టీచర్స్ కాంప్లెక్స్ సెంటర్లు, స్కూల్ కాంప్లెక్స్ సెంటర్లుగా పేర్లు మార్పు చెందుతూ వచ్చిన మైనర్ మీడియా కాంప్లెక్స్‌లు మేజర్ మీడియా కాంప్లెక్స్‌లలో ఎప్పుడూ కలవలేదని పేర్కొన్నారు. టీచర్స్ ఓరియెంటేషన్ ప్రోగ్రామ్స్ ప్రత్యేకంగా ఉర్దూ మీడియంలో నిర్వహిస్తే ఇటు ఉపాధ్యాయులకు, అటు విద్యార్థులకు సత్ఫలితాలు ఇస్తాయని వివరించారు. స్పందించిన మంత్రి ఉర్దూ మీడియం పాఠశాలలకు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అభివృద్ధి పథంలో నడిపిస్తామని, ఉర్దూ కాంప్లెక్స్ ఉనికిని కాపాడుతామని ఎలాంటి ఆందోళన అవసరం లేదని మంత్రి హామీ ఇచ్చారు.

పెండింగ్ పనులన్నీ త్వరగా పూర్తి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజాశక్తి - కడప

జిల్లాలో పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల నిర్మాణ పనులను ఈ ఆర్థిక సవత్సరంలోగా పూర్తి చేయాలని కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అన్ని శాఖల ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో డిఎంఎఫ్ ద్వారా జిల్లాలో జరుగుతున్న వివిధ రకాల అభివృద్ధి నిర్మాణ పనుల పురోగతిపై ఆయా శాఖల ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిలో భాగంగా జిల్లా మినరల్ ఫండ్ ద్వారా నిర్మిస్తున్న వివిధ రకాల పెండింగ్ పనులను ఈ ఆర్థిక సంవత్సరంలోగా పూర్తి చేయాలన్నారు. అర్బన్, రూరల్ ప్రాంతాల్లో చేపట్టిన అన్ని రకాల నిర్మణాలను నాణ్యతలో రాజీ లేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీల సమన్వయ సహకారంతో ఆయా నియోజకవర్గాల్లో నిర్వహిస్తున్న అన్ని రకాల పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి స్థానిక ప్రజాప్రతినిధుల సమన్వయంతో పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు. ఆకాంక్ష జిల్లాల అభివృద్ధిలో భాగంగా జిల్లాలో ఎంపికైన మండలాల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పించాలన్నారు. ఆయా మండలాల్లోని అన్ని గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలన్నారు. ఆయా గ్రామాల్లో వ్యవసాయ అనుబంధ రంగాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల ప్రపోసల్స్‌ను అందజేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఒ హజరతయ్య, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, ఎపిఎంఐపి, ఎపిఎస్ఆర్ఐసి, ఆర్అండ్‌బి, ఎస్ఎస్ఎ, హౌసింగ్, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

పంచాయతీ రాజ్ వ్యవస్థపైనే దాడి

- ఎంపిడిఒను పరామర్శించిన రాజేంద్రప్రసాద్

ప్రజాశక్తి-కడప అర్బన్



ఎంపిడిఒను పరామర్శిస్తున్న రాజేంద్రప్రసాద్

గాలివీడు ఎంపిడిఒ జవహర్‌బాబుపై దాడిచేయడమంటే పంచాయతీ రాజ్ వ్యవస్థలపైనే దాడిచేయడమని ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వై.వి.బి.రాజేంద్రప్రసాద్ అన్నారు. సర్పంచ్‌ల సంఘం, పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర కమిటీ నాయకులతో కలసి గాలివీడు మండల పరిషత్ కార్యాలయంలో వైసిపి నాయకుల చేతిలో దాడికి గురై రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఎంపిడిఒ జవహర్ బాబును సోమవారం పరామర్శించి ధైర్యం చెప్పారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా చట్టాన్ని పటిష్టంగా అమలు చేయమని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. అనంతరం రాజేంద్రప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ ఎంపిడిఒలు అంటే పంచాయతీ రాజ్ ఛాంబర్‌లో ఒక భాగమని అందుకనే ఎంపిడిఒపైన జరిగిన దాడిని మొత్తం పంచాయతీ రాజ్ వ్యవస్థపైనే జరిగిన దాడిగా భావిస్తూ ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఏ అధికారి కూడా ఇటువంటి పరిస్థితి రాకుండా చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని కోరారు. దాడి చేసిన నిందితుడు సుదర్శన్‌రెడ్డికి మద్దతుగా బద్వేల్‌లో లాయర్లు చేసిన నిరసన హాస్యాస్పదమన్నారు. లాయర్ పట్టాతో పాటు రౌడీయిజం పట్టా ఏమైనా పొందారా మీరు, లాయర్లైతే ఎవరినైనా కొడతారా, అటువంటివారిని మంద లించేది పోయి మద్దతుగా నిలుస్తారా అని సూటిగా ప్రశ్నించారు. కార్యక్ర మంలో పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్‌రెడ్డి, ఉపాధ్యక్షులు కొత్తపు మునిరెడ్డి, జల్లు కొండయ్య, సింగంశెట్టి సుబ్బరామయ్య, చిత్తూరు జిల్లా పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షుడు చుక్కా ధనుంజయ యాదవ్, సర్పంచ్ల సంఘం రాష్ట్ర కార్యదర్శులు భూమా గోపాల్‌రెడ్డి, పార్థసారధిరెడ్డి, యనమల సుధాకర్, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, పంచాయతీ రాజ్ ఛాంబర్, సర్పంచ్‌ల సంఘం నాయకులు చింత కిరణ్ యాదవ్, కుప్పాల సుబ్బయ్య, సంగటి గంగిరెడ్డి, లక్ష్మీనారాయణ, ప్రభాకర్‌రెడ్డి, నాగార్జున ఆచారి, రామాంజనేయరెడ్డి, మహేష్ పాల్గొన్నారు.

వేగవంతంగా ఆర్‌డిఎస్ఎస్ పనులు



సమావేశంలో మాట్లాడుతున్న చీఫ్ జనరల్ మేనేజర్ ఆయుబ్‌ఖాన్

ప్రజాశక్తి - కడప

ఆర్‌డిఎస్ఎస్ పనులు వేగవంతం చేయాలని దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ ఆయుబ్‌ఖాన్ కాంట్రాక్టర్లను కోరారు. సోమవారం కడప విద్యుత్ భవన్‌లోని సమావేశ మందిరంలో ఆర్‌డిఎస్ఎస్ పథకం కింద జిల్లాలో జరుగుతున్న పనుల ప్రగతిపై జిల్లా విద్యుత్ శాఖ అధికారి ఎస్ రమణతో కలిసి జిల్లాలోని కాంట్రాక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ జనరల్ మేనేజర్ మాట్లాడుతూ పనుల నాణ్యతలో రాజీపడకుండా వేగవంతం చేసి గ్రామీణ ప్రాంత అభివృద్ధిలో తమ వంతుగా కాంట్రాక్టర్లు పనులు పూర్తి చేయాలని తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి దేశ అభివృద్ధికి చిహ్నాలని గుర్తు చేశారు. ఆర్‌డిఎస్ ఎస్ పథకం ద్వారా పల్లెలను పట్టణాలతో ఏ మాత్రం తీసుపోకుండా అభివృద్ధి చేసేందుకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో అత్యంత ప్రధానమైన త్రీ ఫేస్ విద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని చెప్పారు. పల్లెలోని సింగిల్ ఫేస్ కేబుల్ లైన్ల స్థానంలో త్రీఫేస్ ఐదు వైర్ల ఎల్టి లైన్‌ను కండక్టర్ ద్వారా ఏర్పాటు చేయడం, సింగల్ ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్ల స్థానంలో త్రీఫేస్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటుచేసి పల్లెల్లో ఉండే విద్యుత్ వ్యవస్థను బలోపేతం చేస్తామన్నారు. ఈ ప్రక్రియ ఎంత త్వరగా పూర్తయితే అంత త్వరగా గ్రామీణ ప్రాంతాలలో నిరంతర నాణ్యమైన త్రీఫేస్ విద్యుత్ సరఫరా చేయవచ్చని అన్నారు. తద్వారా పట్టణాలకు దీటుగా పరిశ్రమల ఏర్పాటుకు సులభతరం అవుతుందన్నారు. కొంతమంది కాంట్రాక్టర్లు కొత్త లైన్లు వేయుటకు క్షేత్ర స్థాయిలో రైతుల నుంచి అభ్యంతరాలు వస్తున్నాయని తెలిపారు. లైన్లను పొలం గట్ల వెంబడి తీసుకు వెళ్లాలని సూచించారు. ఈ మహత్తరమైన కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయానికి ప్రత్యేకంగా, గృహాలకు ప్రత్యేకంగా విద్యుత్ వ్యవస్థ వేరు వేరుగా ఏర్పడుతుంది అని తెలిపారు. తద్వారా నిరంతర నాణ్యమైన 24 గంటల త్రీఫేస్ విద్యుత్ సరఫరా ఉంటుందని అన్నారు. ప్రజలు కూడా గ్రామీణ ప్రాంత అభివృద్ధికి తమ వంతుగా కొత్త లైన్లు వేయడానికి ఆటంకాలు కల్గించకుండా తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కన్స్ట్రక్షన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు నాగరాజు, శ్రీనివాసులు, డిఇఇలు, ఎఇలు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

పటిష్టంగా దేహదారుఢ్య పరీక్షలు

- ఎస్‌పి వి.విద్యాసాగర్ నాయుడు

ప్రజాశక్తి -కడప అర్బన్



పరీక్షలను పరిశీలిస్తున్న ఎస్‌పి విద్యాసాగర్ నాయుడు

పోలీసు నియామక ప్రక్రియలో భాగంగా కడప ఉమ్మడి జిల్లాకు సంబంధించి కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు నగర శివార్లలోని జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రం (డిటిసి) లో దేహదారుఢ్య పరీక్షలు మొదటి రోజు ప్రారంభమయ్యాయి. సోమవారం డిటిసిలో వి.విద్యాసాగర్ నాయుడు దేహదారుఢ్య సామర్థ్య పరీక్షలను ప్రారంభించి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్షను పూర్తి చేసిన అభ్యర్థులకు ఫిజికల్ మెజర్ మెంట్, ఫిజికల్ ఎఫిషియన్సీ పరీక్షలు ప్రారంభమయ్యాయన్నారు. జిల్లాలో 4,492 మంది అభ్యర్థులు పాల్గొంటున్నారన్నారు. రోజూ 6 వందల మంది అభ్యర్థులు పాల్గొంటారని, ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను సిద్ధంగా ఉంచామన్నారు. రోజూ అభ్యర్థులకు మొదటగా సర్టిఫికెట్స్ పరిశీలన, ఎత్తు, ఛాతీ వంటి ఫిజికల్ మెజర్‌మెంట్స్ చేస్తారని చెప్పారు. తర్వాత బయోమెట్రిక్ తీసుకుంటారు. పరీక్షలలో భాగంగా 1600 మీటర్లు, 100 మీటర్లు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహిస్తారన్నారు. దేహ దారుఢ్య పరీక్షల దగ్గర ఎక్కడ కూడా ఎలాంటి ఆరోపణలు, పొరపాట్లకు తావు లేకుండా ఆధునిక ఆర్ఎఫ్ఐడి కంప్యూటరైజ్డ్ టెక్నాలజీతో పకడ్బందీ ఏర్పాట్లు చేశామన్నారు. డిజిటల్‌గా, పారదర్శకంగా ఈవెంట్స్ నిర్వహి స్తున్నామన్నారు. దేహదారుఢ్య పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు వెరిఫికేషన్ కోసం కచ్చితంగా ఒరిజినల్ ధువపత్రాలతో హాజరు కావాలని, నోటిఫికేషన్ వచ్చిన తర్వాత జారీ చేసిన లేటెస్ట్ కుల ధృవీకరణ సర్టిఫికెట్, నాన్ క్రిమిలేయర్ సర్టిఫికెట్లు తీసుకురావాలన్నారు. వాటితో పాటు ఆధార్, స్టేజ్ -2, స్టడీ, మార్క్ లిస్ట్స్, అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్, జిరాక్స్ సర్టిఫికెట్లు అటెస్ట్ చేసినవి తప్పనిసరిగా తీసుకుని రావాల న్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి కె.ప్రకాష్ బాబు, ఎఆర్ అడిషనల్ ఎస్‌పి బి. రమణయ్య, డిఎస్‌పిలు, సిఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు అండగా ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి- కడప అర్బన్



ఎస్ఎఫ్ఐ జెండాను ఆవిష్కరిస్తున్న జిల్లా కార్యదర్శి

పేద, మధ్య తరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యకోసం పోరాడుతున్న విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ అని జిల్లా కార్యదర్శి వీరపోగు రవి పేర్కొన్నారు. ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం కడప నగరంలోని స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల వద్ద జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ 1970, డిసెంబర్ 30న స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలుగా అధ్యయనం, పోరాటం నినాదంతో ఏర్పాటై నేటికి 55సంవత్సరాలు పూర్తి చేసుకుందని తెలిపారు. ప్రభుత్వ విద్యా పరిరక్షణ కోసం 55 ఏళ్లుగా అలుపెరుగని పోరాటం నిర్వహిస్తూ ఎస్ఎఫ్ఐ ముందుకు పోతుందన్నారు. ఎక్కడైతే విద్యార్థుల సమస్యలు ఎదుర్కొంటున్నారో ఆ సమస్యల పరిస్కారం కోసం పోరాటాలు నిర్వహించి విద్యార్థుల గుండెల్లో స్థానాన్ని సంపాదించుకున్న సంఘం ఎస్ఎఫ్ఐ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ విద్యార్థులను పోరాటాలకు సిద్ధం చేస్తూ అనేక విజయాలను సొంతం చేసుకుందన్నారు. పేద విద్యార్థికి విద్య అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని గుర్తు చేస్తూ పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. 'మా దేహం ముక్కలైనా ఈ దేశాన్ని ముక్కలు కానివ్వం' అని భగత్ సింగ్ స్ఫూర్తితో రాబోవు రోజుల్లో విద్యారంగ సమస్య పరిస్కారం కోసం పోరాటాలకు విద్యార్థులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్షులు సుమంత్, నగర నాయకులు రఘు, ఉదయ్, విజయ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



జెండా ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు

ఎస్ఎఫ్ఐది ఉద్యమ స్ఫూర్తి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ఉద్యమ స్ఫూర్తితో ఎస్ఎఫ్ఐ 55 ఏళ్లుగా పోరాటం చేస్తోందని ఆ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎద్దు రాహుల్ తెలిపారు. ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాజీ రాష్ట్ర ఎస్ఎఫ్ఐ నాయకులు డేవిడ్ రాజ్, జిల్లా అధ్యక్షుడు రాహుల్, జిల్లా ఉపాధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, విద్యార్థుల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు. జిఒ నంబర్ 77 రద్దు చేసి పిజి విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తించేలా చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న రు.3,480 కోట్ల వసతి దీవెన, విద్యాదీవెన, బకాయిలు విడుదల చేయాలన్నారు. కెజి నుంచి పిజి వరకు రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలపై నిరంతరం ఎస్ఎఫ్ఐ పోరాడుతూ ఉంటుందన్నారు.రాబోవు రోజుల్లో ఎస్ఎఫ్ఐ బలపడేలా పోరాడతామన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నవీన్, రాము, బాషా, విద్యార్థులు పాల్గొన్నారు.



మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

అబ్దుల్ కలాం విగ్రహ ఏర్పాటుకు వినతి

ప్రజాశక్తి - చాపాడు (మైదుకూరు)

మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ మాజీ రాష్ట్రపతి కలాం నేటి తరానికి ఆదర్శమన్నారు. మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలో ఆయన విగ్రహ ఏర్పాటుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఇందులో భాగంగానే మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులురెడ్డికి వినతిపత్రం అందజేశామన్నారు. ఇందుకు కమిషనర్ సానుకూలంగా స్పందించారన్నారు. కార్యక్రమంలో 6వ వార్డు కౌన్సిలర్ మహబూబ్ బీ, కో-ఆప్షన్ మెంబర్ ఎంఆర్ఎఫ్ సుబ్బయ్య, వైసిపి నాయకులు షౌకత్ ఆలీ, బిఎల్ రఘురామయ్య, మూలె భారత్ రెడ్డి, పిల్లి నాగయ్య, షరీఫ్ పాల్గొన్నారు.

సిఎ ఫైనల్ ఫలితాల్లో ఖాజీపేట విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి - ఖాజీపేట



కుమారుడు వెంకటసాయితో శ్రీనివాసులు

ఇటీవల వెలువడిన చార్టెర్డ్ అకౌంటెంట్ (సిఎ) చివరి ఫలితాల్లో ఖాజీపేటకు చెందిన విద్యార్థి ఉత్తీర్ణత సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు. స్థానిక పిడబ్ల్యుడి బంగ్లా సమీపంలో నివాసం ఉంటున్న శ్రీనివాసులు, లక్ష్మీదేవి దంపతుల కుమారుడు వెంకటసాయి 300 మార్కులకు గానూ 168 సాధించి ఫైనల్ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించారు. నవంబర్‌లో సిఎ ఫైనల్ పరీక్ష నిర్వ హించారు. ఈ ఫలితాలను ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంట్స్ ఆఫ్ ఇండియా (ఐసిఎఐ) ఇటీవల ఫలితాలను విడుదల చేసింది. ఈ సందర్భంగా స్థానికులు విజేత వెంకటసాయిని అభినందించారు. ఈ విద్యార్థి 10వ తరగతి సాయికృప విద్యా మందిర్‌లో 9.2 జిపిఎ సాధించారు. ఇంటర్మీడియట్ గుంటూరు మాస్టర్ మైండ్స్ జూనియర్ కళాశాలలో చదివారు. ఇంటర్‌లో 971 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభను చాటుకున్నారు. విద్యార్థి తల్లిదండ్రులు ఇరువురు టైలర్ల వృత్తి కొనసాగిస్తున్నారు. తమ కుమారుడు సిఎ ఉత్తీర్ణత సాధించడం చాలా గర్వకారణంగా ఉందని వారు సంతోషం వ్యక్తం చేశారు.

నేడు పెన్షన్లు పంపిణీ

ప్రజాశక్తి - సింహాద్రిపురం

పెన్షన్లను మంగళవారం పంపిణీ చేస్తున్నట్లు ఎంపిడిఒ కృష్ణమూర్తి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల వ్యాప్తంగా 5,341 మంది పెన్షన్ దారులకు రూ2.24 కోట్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఆ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. లబ్ధిదారులు తమ ఇంటి వద్ద ఉండి పెన్షన్ డబ్బులు తీసుకోవాలని ఆయన కోరారు.



విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న ఆర్ఎం

కార్గో సేవలకు ప్రోత్సాహం : ఆర్ఎం

ప్రజాశక్తి- కడప అర్బన్

ఆర్‌టిసి కార్గో డోర్ డెలివరీ సేవలకు ప్రోత్సాహం కల్పిస్తున్నట్లు ఆర్ఎం గోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం కార్గో డోర్ డెలివరీ మాసోత్సవం సందర్భంగా మొదటి లక్కీ డ్రా విజేతలు ముగ్గురికి అందజేశారు. ఎంపికైన వారికి వెయ్యి రూపాయలు విలువైన నిత్యవసర వస్తువులు అందజేశారు. కార్యక్రమంలో ఎటిఎం కమర్షియల్ జనార్ధన్, డిపో మేనేజర్ డిల్లేశ్వరరావు, ట్రాఫిక్ సూపర్‌వైజర్ మంజుల, ఆర్ఎంఇ రామచంద్ర, డిఎంఇ గురు ప్రసాద్ రెడ్డి, కార్గో కాంట్రాక్టు మేనేజర్ సురేంద్ర పాల్గొన్నారు.

అనాథ మృతదేహానికి అంత్యక్రియలు

ప్రజాశక్తి - కడప సిటీ

వన్ టౌన్ సిఐ రామకృష్ణ సూచన మేరకు స్థానిక మహావీర్ సర్కిల్‌లో సోమవారం అనాథ మృతదేహానికి మేము సైతం సేవా సంస్థ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. గుర్తు తెలియని వాహనం ఢీకొని 35ఏళ్ల వ్యక్తి మృతి చెందాడు. మృతదేహాన్ని కడప రిమ్స్ మార్చురీకి తరలిం చారు. మేము సైతం సేవా సంస్థ సభ్యులు రిమ్స్ చేరుకుని మృతదేహాన్ని నగ రంలోని మోచంపేట హిందూ శ్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. కార్యక్రమంలో మేము సైతం సభ్యులు రాము, అయ్యవారయ్య, రామలోకం, రామరాజు, నరసింహ, శివరాం, గురవయ్య, నీలకంఠ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.



అంత్యక్రియల్లో మేము సైతం సేవా సంస్థ సభ్యులు

రైతుల కోసం 1.5 టిఎంసిల నీరు విడుదల

ప్రజాశక్తి - సింహాద్రిపురం

మండలంలోని పైడిపాలెం రిజర్వాయర్ నుంచి రైతుల అవసరం మేరకు 1.5 టిఎంసి నీరు విడుదల చేశామని గండికోట లిఫ్ట్ ఇరిగేషన్ ఇఇ శ్రీనివాసులు తెలిపారు. ఆ మేరకు సోమవారం ఆయన మాట్లాడుతూ పైడిపాలెం రిజర్వాయర్ నుంచి వేముల మండలంలోని నారేపల్లె, తొండూరు మండలంలోని సంతకోవూరు, పోతులపల్లె, గంగన్నపల్లి, చెర్లోపల్లి కుంట, ఉడవగండ్ల, గంగాదేవి పల్లి, తొండూరు 1, 2, మల్లెల, బూచుపల్లి చెరువులకు నీటిని విడుదల చేసి పూర్తి సామర్థ్యంతో నింపనున్నట్లు ఆయన పేర్కొన్నారు. సింహాద్రిపురం మండలంలోని భానుకోట, లోమలచెరువుతోపాటు హిమకుంట్ల ఫీడర్ కెనాల్‌కు నీటిని విడుదల చేశామన్నారు. ఫీడర్ కెనాల్ నుంచి రైతుల అవసరాల మేరకు పులివెందుల బ్రాంచ్ కెనాల్‌కు నీటిని విడుదల చేశామన్నారు. రిజర్వాయర్ సామర్థ్యం 6 టిఎంసి కాగా ప్రస్తుతం 4.95 టిఎంసి నీరు నిల్వ ఉందన్నారు. రాబోయే రోజుల్లో కూడా రైతుల అవసరాల మేరకు కుంటలు నింపడం, ఫీడర్ కెనాల్ నుంచి పులివెందుల బ్రాంచ్ కెనాల్‌కు నీటిని విడుదల చేస్తామన్నారు. రైతుల అభ్యున్నతికి కృషి చేస్తామని ఇఇ వివరించారు.



పైడిపాలెం రిజర్వాయర్‌లో నిల్వ ఉన్న నీరు

సిబ్బంది లేకపోవడంతో ఎమ్మెల్యే ఆగ్రహం



సిబ్బంది రిజిస్టర్‌ను తనిఖీ చేస్తున్న ఎమ్మెల్యే పుట్టా


ప్రజాశక్తి - ఖాజీపేట

ప్రభుత్వ ఉద్యోగులు అంకితభావంతో విధులు నిర్వర్తించి ప్రజలకు మంచి సేవలందించాలి. ప్రభుత్వానికి మంచి పేరు సంపాదించాలి. విధుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించినా, అవినీతికి పాల్పడినా సహించేదిలేదని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ హెచ్చరించారు. సోమవారం మండల పరిధిలోని పుల్లూరు సచివాలయాన్ని ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయ ఉద్యోగులు రిజిస్టర్ల సంతకాలు పెట్టి కార్యాలయంలో లేకపోవడం పట్ల ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మూమెంట్ రిజిస్టర్‌ను సిబ్బంది నిర్వహణ చేయకపోవడం పట్ల తీవ్రంగా మండి పడ్డారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు సేవలు అందించి మంచి పేరు సంపాదించుకోవాలని సూచించారు. ప్రజలను ఇబ్బందులకు గురిచేసి ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొస్తే చూస్తూ ఊరుకునేది లేదని తీవ్రంగా హెచ్చరించారు. సచివాలయ ఉద్యోగులు చాలావరకు కార్యాలయాల్లో సక్రమంగా ఉండడం లేదన్న ఆరోపణలు ప్రజల నుంచి ఎక్కువగా వస్తున్నాయని, తమ దృష్టికి కూడా తెస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సమయపాలన పాటించకుండా ఉంటే క్రమశిక్షణ చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు.

సామాన్య రైతులకు అందుబాటులో ఉంచాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ప్రొద్దుటూరు పట్టణ పరిధిలో నిరుపయోగంగా ఉన్న రైతు బజార్‌ను సామాన్య రైతులకు అందుబాటులో ఉండేలా పునఃప్రారంభించి దళారుల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని ఎపి రాష్ట్ర అభివృద్ధి వేదిక డిమాండ్ చేసింది ఆ మేరకు కన్వీనర్ గంజికుంట నాగరాజు ఆధ్వర్యంలో సోమవారం తహశీల్దార్ గంగయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గంజికుంట నాగరాజు మాట్లాడుతూ లక్షలు వెచ్చించి నిర్మించిన రైతుబజార్ నిరుపయోగంగా ఉందన్నారు. ప్రొద్దుటూరు రూరల్ పరిధిలో ఉన్న సీజనల్ రైతులు పండించిన కూరగాయలకు సరైన గిట్టుబాటు ధరలేక మధ్య దళారులు నిర్ణయించిన రేటుకే విక్రయిస్తూ ట్రాన్స్‌ఫోర్ట్ ఖర్చులకు కూడా రైతులు భరిస్తున్నారన్నారు. కూరగాయలకు సరైన ధర రైతులే నిర్ణయించి నేరుగా ప్రజలకు అమ్ముకునే వ్యవస్థ అమలు చేయాలన్నారు. ఆ మేరకు మార్కెట్ గిడ్డంగు శాఖ ధరల పట్టికను రూపొందించాలన్నారు. స్పందించిన తహశీల్దార్ తక్షణమే సంబంధిత వ్యవసాయ శాఖ ఎడితో చర్చిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సభ్యులు కొత్తపల్లె ఎల్లయ్య, అప్పపోగుల ఎల్లయ్య, ప్రవీణ్, కుమార్ పాల్గొన్నారు.



తహశీల్దార్‌కు వినతిపత్రమిస్తున్న రాష్ట్ర అభివృద్ధి వేదిక సభ్యులు

ప్రజల దృష్టి మళ్లించడమే ప్రభుత్వం ఎత్తుగడ

- పిసిసి అధికార ప్రతినిధి ఎన్.తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

గోదావరి-పెన్నా రూ.80వేల కోట్లతో అనుసంధానం చేస్తామని కూటమి ప్రభుత్వం చెప్పడం.. ఆ ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించే ఎత్తుగడ మాత్రమేనని మాజీ రాజ్యసభ సభ్యులు ఎన్.తులసిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అమ్మకు అన్నం పెట్టని ప్రబుద్ధుడు పిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తా అన్నట్లుంది రాష్ట్ర ప్రభుత్వం వైఖరి అన్నారు. తెగిపోయి కొట్టుకు పోయిన అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణానికి దిక్కులేదని విమర్శించారు. తెలుగుగంగ, గాలేరు-నగరి, హంద్రీ-నీవా, వెలుగొండ, పోలవరం ప్రాజెక్టులు నిధులు లేక ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయని విమర్శించారు. సూపర్ సిక్స్ హామీల అమలులో టిడిపి కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కరెంటు ఛార్జీల పెంపుపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. రైతుల ఆత్మహత్యలు రోజురోజుకూ పెరుగుతున్నాయనితెలిపారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయన్నారు. ఇప్పటికైనా పిట్టలదొర డైలాగులు మానుకొని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ సూచిస్తున్ననట్లు చెప్పారు. ప్రపంచ తెలుగు రచయితల మహాసభ తీర్మానాలు అమలు చేయాలని కోరారు. భాష, శ్వాస ఒకటే అన్నారు. ప్రపంచంలోని అన్ని దేశాల్లో ప్రతి రాష్ట్రం తమ, తమ మాతృ భాషకు పెద్దపీట వేస్తాయన్నారు. తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్‌లో అందుకు పూర్తి విరుద్ధంగా జరుగుతోందన్నారు.

పాపాఘ్ని నది హైలెవెల్ బ్రిడ్జి పరిశీలన



హై లెవెల్ బ్రిడ్జిని పరిశీలిస్తున్న చీఫ్ ఇంజనీర్ బాలు నాయక్

పజాశక్తి - వేంపల్లె

పాపాఘ్ని నది ఒడ్డులో నిర్మించిన హై లెవెల్ బ్రిడ్జిని పంచాయతీ రాజ్ శాఖ రాష్ట్ర ఇంజినీరింగ్ ఇన్ చీఫ్ బాలు నాయక్ పరిశీలించారు. హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి కావడంతో సోమవారం ఆయన ఎస్ఇ శ్రీనివాసులురెడ్డితో కలిసి బ్రిడ్జి నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018లో రూ.33 కోట్ల వ్యయంతో పాపాఘ్ని నదిలో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం కోసం ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఈ పనులను హైదరాబాదుకు చెందిన ఆర్ఎస్‌వి కంపెనీ కాంట్రాక్టు దక్కించుకుందన్నారు. రెండేళ్ల క్రితం పాపాఘ్ని నదిలో వరద నీరు ఉధృతంగా ప్రవహించడంతో నిర్మాణ పనులు ఆగిపోయి ఆలస్య మైందన్నారు. నదిలో మొత్తం 16 పిల్లర్లుతో బ్రిడ్జి, రోడ్డుకు ఇరువైపులా వాకింగ్ ట్రాక్ నిర్మించారన్నారు. కొంతమేర నిర్మాణం పనులు పెండింగ్ పడడంతో రూ.80 లక్షల మేర కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి తన ఎంపీ నిధులు కేటాయించి పూర్తి చేశారన్నారు. ప్రస్తుతం అలిరెడ్డిపల్లె, ఎగువ తువ్వపల్లె, దిగువ తువ్వపల్లె గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు, రైతులు వేంపల్లి మండల కేంద్రానికి రాకపోకలు ఇబ్బందులు లేకుండా సజావుగా సాగుతుండడంతో సంతోషం వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ నిధులతో బ్రిడ్జి ముందు, వెనుక భాగాల వద్ద గ్రీనరీ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఇఇలు శ్యామ్‌సుందర్ రాజు, రామచంద్ర నాయక్, డిఇ సుధాకర్‌రెడ్డి, ఎఇ శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.



యుటిఎఫ్ కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న డిఇఓ మీనాక్షి

యుటిఎఫ్ సేవలు ప్రశంసనీయం : డిఇఒ

ప్రజాశక్తి- కడప అర్బన్ : ఉపాధ్యాయ లోకానికి యుటిఎఫ్ సేవలు ప్రశంసనీయమని జిల్లా విద్యాశాఖ అధికారి యు.మీనాక్షి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం కడపలోని సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి కార్యాలయంలో యుటిఎఫ్ డైరీ, కేలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయ లోకానికి సేవలు అందించడంలో యుటిఎఫ్ అగ్ర భాగాన ఉండటం అభినందనీయమన్నారు. యుటిఎఫ్ కేవలం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికే పరిమితం కాకుండా సామాజిక కార్యక్రమాల్లో సైతం పాలుపంచుకుంటుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో విపత్తులు సంభవించిన పలు సందర్భాల్లోనూ, కరోనా సమయంలోనూ యుటిఎఫ్ ప్రజలకు అండగా నిలవటం సంతోషదాయకమన్నారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం యుటిఎఫ్ ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి కృషి చేస్తుందని తెలిపారు. ప్రతి ఏడాది యుటిఎఫ్‌చే రూపొందించబడే డైరీలు, క్యాలెండర్లు ఉపాధ్యాయులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీ రాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు, యుటిఎఫ్ జిల్లా ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శులు సి.వి.రమణ, ఎస్.ఎజాస్ అహ్మద్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.కృష్ణారెడ్డి, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.ప్రభాకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్, శ్రీకాంత్, సురేష్‌కుమార్, వీరనారాయణ పాల్గొన్నారు.

యువత నిరంతరం ఉత్సాహం చూపాలి : విసి

ప్రజాశక్తి - కడప అర్బన్

యువత నిరంతరం ఉత్సాహంగా ఉండాలని వైవీయూ విసి ప్రొఫెసర్ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. భారత ప్రభుత్వ నెహ్రూ యువకేంద్ర ఆధ్వర్యంలో విశాఖ యువతకు ఇంటర్ డిస్ట్రిక్ యూత్ ఎక్స్ఛేంజ్ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. ఎన్నో కార్యక్రమాలు చేపడుతూ ఉంటుందని ప్రతి ఒక్కరూ ఇలాంటి కార్యక్రమాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చారిత్రాత్మక ప్రాముఖ్యత కలిగిన ప్రాంతాలను సందర్శించడం వల్ల సమాజం పట్ల మమకారం ఏర్పడుతుందని అన్నారు. కడప జిల్లా పరిధిలోని సిద్ధవటం, ఒంటిమిట్ట, తిరుమల తొలి గడప వెంకటేశ్వర స్వామి ఆలయం, అమీన్ పీర్ దర్గా, గండికోట తదితర చారిత్రక ప్రదేశాలను గొప్ప అనుభూతి యువతకు కలిగిందన్నారు. జిల్లాలో ఎన్నో చారిత్రక ప్రదేశాలు, కళాఖండాలు విశేషంగా ఆకర్షిస్తాయని అన్నారు. ప్రపంచానికి శిల్పాలు తయారు చేయడం నేర్పింది భారతీయులు అన్నారు. జీవితంలో ఒక వ్యక్తి ఎదిగేందుకు ఎంతో పట్టుదలతో పనిచేయాలని చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రఘునాథ్ రెడ్డి, కళాశాల జయరాంరెడ్డి, స్టెప్ సిఇఒ సాయి గ్రేస్, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ వెంకటరామిరెడ్డి, నెహ్రూ యువ కేంద్ర జిల్లా అధికారి మణికంఠ, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విసి ప్రొఫెసర్ కృష్ణారెడ్డి



ద్వారకానగరంలో చేపడుతున్న పూడికతీత పనులు

సిద్ధారెడ్డిపల్లెలో పారిశుధ్య పనులు

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని సిద్ధారెడ్డిపల్లె గ్రామంలో సోమవారం సర్పంచ్ బి.సరోజమ్మ ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు చేపట్టారు. పంచాయతీ పరిధిలోని సిద్ధారెడ్డిపల్లి గ్రామంతోపాటు ద్వారకనగరంలో డ్రయినేజీ కాలువలో పూడికతీత పనులు చేపట్టారు. మురికి కుంటల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ద్వారకానగరం ఎస్‌సి కాలనీలో జెసిబి యంత్ర సహాయంతో మురికి కాలువలో పూడికతీత పనులు మొదలెట్టారు. పంచాయతీ పరిధిలో పూర్తిగా బ్లీచింగ్ చల్లించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుమలత, ఆశా వర్కర్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

సిఎం సహాయ నిధి చెక్కులు అందజేత

ప్రజాశక్తి - చాపాడు

మైదుకూరు నియోజవకవర్గ పరిధిలో సిఎం సహాయ నిధి కింద 22 మంది బాధితులకు రూ.26.72 లక్షల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సోమవారం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా అన్ని రకాల సేవలకు ఉచితంగా వైద్యం అందిస్తుందన్నారు. పథకం ద్వారా వైద్య సేవలు అందని వారు ఎవరైనా ఉంటే.. అలాంటివారు ఆర్థికంగా నష్టపోకుండా సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా నిధులు మంజూరు చేస్తున్నామన్నారు. ప్రభుత్వం పేద ప్రజలను అన్ని విధాలా ఆదుకుంటుందన్నారు. చాపాడు గ్రామానికి చెందిన జింక నడిపి చెన్నయ్య బైక్ ఆక్సిడెంట్‌లో మరణించారన్నారు. వారి కుటుంబాన్ని ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆదుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో టిడిపి చాపాడు మం డల అధ్యక్షుడు అన్నవరం సుధాకర్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మునిశేఖర్ రెడ్డి, మైనార్టీ పార్లమెంట్ కార్యదర్శి అక్బర్ సలీం, నాయకులు పాల్గొన్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఎఒ నాగలక్ష్మి

తెగుళ్ల నివారణకు చర్యలు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

మండలంలోని చిన్న రంగాపురం గ్రామంలో ఆహారం, పోషకాల భద్రత, వంట నూనెలు, నూనె గింజలు జాతీయ యంత్రం 2024-25 వేరుశనగ పంటలో రెండు ఎకరాల్లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ జి.నాగలక్ష్మి రైతులతోపాటు వేరుశనగ పంటలో రసం పీల్చే పురుగులను గమనించారు. రసం పీల్చే పురుగులు నివారణకు పసుపుపచ్చ పల్లాలు ఎకరానికి 25 చొప్పున పెట్టుకోవాలని సూచించారు. రసం పిలిచే పురుగుల ఉధృతిని తగ్గించుకోవచ్చని వివరించారు. పసుపు పచ్చ పల్లాలను 25 ఎకరాకు పెట్టించారు. వేరుకుళ్లు తెగులు నివారణకు విత్తనం నాటేటప్పుడే శుద్ధి చేయాలన్నారు. మాన్కోజూబ్ మూడు గ్రాములు లేదా టేబు కొనసాల్ ఒక గ్రాము లీటర్ నీటికి కలిపి విత్తన శుద్ధి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సురేష్, ఐసిఆర్‌పి మునిలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై మహిళలకు విస్తృత అవగాహన

ప్రజాశక్తి - వేముల



కషాయాల తయారీని పరిశీలిస్తున్న వసంతకుమారి

మండలంలో మహిళలకు ప్రకృతి వ్యవసాయంపై విస్తృతంగా అవగాహన కల్పించి, అమలు చేయాలని ప్రకృతి వ్యవసాయం అడిషనల్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వసంత కుమారి సూచించారు. స్థానిక మహిళా సమాఖ్య కార్యాలయంలో సోమవారం ఆమె ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏ గ్రేడ్ మోడల్ డిపిఎం మోడల్ కూరగాయల సాగు ప్రోత్సహించాలన్నారు. ప్రతి గ్రామంలో ప్రకృతి వ్యవసాయ కషాయాల తయారీ కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. తద్వారా చీనీ, అరటి, మిరప, టమోటా పంటలకు రక్షణ కల్పించవచ్చన్నారు. వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ఆంజనేయులు మాట్లాడుతూ సంఘం సమావేశాల్లో మహిళలకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రం ఏర్పాటు చేసుకునే వారికి రుణ సదుపాయం కల్పిస్తామన్నారు. మహిళా రైతులను రైతు ఉత్పత్తిదారుల సహకార సంఘాలుగా ఏర్పాటు చేస్తామన్నారు. డ్వాక్రా సంఘాల మాదిరిగానే ఎఫ్‌పిఒ గ్రూపులకు రుణాలు మంజూరు చేస్తారని, ఆసక్తి ఉన్న రైతులను గ్రూపులుగా ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ డివిజనల్ మాస్టర్ ట్రైనర్ భాస్కర్, యూనిట్ ఇన్‌ఛార్జిలు, మోడల్ మేకర్ ప్రకృతి వ్యవసాయ ఐసిఆర్‌పిలు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి - కడప : భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని డిఆర్ఒ విశ్వేశ్వర నాయుడు సోమవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లాలో 30 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బద్వేల్ రెవెన్యూ డివిజన్ లోని బి. కోడూరు మండలం కామకుంట, బి మఠం మండలం రేకులకుంట, బద్వేల్ మండలం కొంగలవీడు, కలసపాడు మండలం కలసపాడు, ఎస్ఎకెఎన్ మండలం వెంగలంపల్లి, పోరుమామిళ్ల మండలం సిద్దన కిచయపల్లె , కొత్రపటిపల్లి, పులివెందుల రెవెన్యూ డివిజన్ లోని చక్రాయపేట మండలం నేర్సుపల్లి, వేంపల్లి మండలం అలిరెడ్డిపల్లి, లింగాల, హిరోజిపురం, తదితర గ్రామాల్లో సదస్సులుటాయని పేర్కొన్నారు.